ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేటు

	నగర సర్కిలు ద్వారా	పల్లె ద్వారా	మన సంస్థ ద్వారా
ఒక నెలకు	5-00	5-85	6-40
మూడు నెలలకు	14-85	16-90	19-00
ఆరు నెలలకు	29-70	33-75	38-00
సంవత్సరానికి	59-50	67-00	75-50

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజరు
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర)

ఫ్యూర్‌ఫూట్
స్వెటర్స్ అండ్ కార్డిగాన్స్
స్త్రీలు, పురుషులు, పిల్లలకు
కొత్తస్టాక్ ఇప్పుడే వచ్చింది
తేజా మల్స్
టెక్స్‌టైల్ ఎంపోరియం
ఎమ్. జి రోడ్ - సికింద్రాబాద్

సంపుటి 12 : సంచిక 86 * సికిందరాబాద్ 27—12—1971 సోమవారం * 6 పేజీలు : 16 పైసలు

ఇస్మాయిల్ అధ్యక్షుడుగా 39మందిసభ్యులతో అడ్‌హాక్ పి.సి.సి. కార్యవర్గం

కార్యదర్శులుగా చక్రపాణి, ఎస్.బి.పి. సత్యనారాయణరావు, టి. రంగారెడ్డి, కె. వి. కేశవులు నియామకం

న్యూఢిల్లీ డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటి 39 మంది సభ్యుల కార్యవర్గం అధ్యక్షునిగా మహ్మద్ ఇస్మాయిల్‌ను నామినేట్ చేశారు

అఖిల భారత అధికార కాంగ్రెస్ కమిటి నేడు విడుదల చేసిన జాబితాలో కార్యదర్శులుగా ఈ దిగువ వారిని నామినేట్ చేశారు.

ఎం వి. కృష్ణారావు, ఎ. చక్రపాణి ఎస్ బి.పి. సత్యనారాయణ రావు, టి.రంగారెడ్డి, కె వి కేశవులు

ముఖ్యమంత్రి పి. వి నరసింహారావుకు సభ్యత్వంకల పదిహేను మంది సభ్యులతో కూడుకున్న రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇస్మాయిల్ నాయకత్వం వహించుతారు

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పేరును కార్యవర్గములో కాని ఎన్నికల కమిటిలో కాని చేర్చలేదు

శ్రీ బ్రహ్మానందరెడ్డి పార్టీ కేంద్ర కార్యవర్గంలోను కేంద్ర ఎన్నికల సంఘంలోను సభ్యులుగా ఉన్నారు. కాబట్టి రాష్ట్ర కమిటీలలో ఆయన పేరును చేర్చలేదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి శర్మ జాబితాను పత్రికలకు విడుదలచేస్తూ చెప్పారు

అఖిల భారత అధికార కాంగ్రెస్ కమిటి నేడు విడుదల చేసిన జాబితాలో కార్యదర్శులుగా ఈ దిగువ వారిని నామినేట్ చేశారు.

ఎం వి. కృష్ణారావు, ఎ. చక్రపాణి ఎస్ బి.పి. సత్యనారాయణ రావు, టి.రంగారెడ్డి, కె వి కేశవులు

ముఖ్యమంత్రి పి. వి నరసింహారావుకు సభ్యత్వంకల పదిహేను మంది సభ్యులతో కూడుకున్న రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇస్మాయిల్ నాయకత్వం వహించుతారు

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పేరును కార్యవర్గములో కాని ఎన్నికల కమిటిలో కాని చేర్చలేదు

శ్రీ బ్రహ్మానందరెడ్డి పార్టీ కేంద్ర కార్యవర్గంలోను కేంద్ర ఎన్నికల సంఘంలోను సభ్యులుగా ఉన్నారు. కాబట్టి రాష్ట్ర కమిటీలలో ఆయన పేరును చేర్చలేదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి శర్మ జాబితాను పత్రికలకు విడుదలచేస్తూ చెప్పారు

భారత పాకిస్తాన్ల మధ్య ఉత్పన్నమయ్యే మానవ కారుణ్య సమస్యలు

సహాయపడే నిమిత్తం సమితి ప్రతినిధి నియామకం

న్యూయార్క్, డిసెంబర్ 26 (యు ఎన్. ఐ)

భారత పాకిస్తాన్ మధ్య పోరాట విరమణానంతరం కాందిశీకులకు సహాయం గాయపడిన సైనికులకు చికిత్సవంటి పౌర సంబంధమైన సమస్యల పరిష్కారంలో తోడ్పడటానికై సమితి ప్రధాన కార్యదర్శి థాంట్ ఇటాలియన్ అధికారి విటోరియో విన్స్‌పియర్ గిసియార్డిని తమ ప్రత్యేక ప్రతినిధిగా నియమించారు.

విన్స్‌పియర్ గిసియార్డినమితి ఉపకార్యక్రమాలలో ఒకరు జెనీవాలోని సమితి కార్యాలయం డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తున్నారు

[illegible] సమస్యలు పరిష్కరించబడవలసివున్న మానవతా సమస్యల దృష్ట్యా నిజానికి భారత పాకిస్తాన్లకు విశ్వసనీయంగా థాంట్ తమ ప్రత్యేక ప్రతినిధినికోరారు భారత పాకిస్తాన్ ప్రభుత్వాలను విన్స్‌పియర్ గిసియార్డితో సహకరించవలసినదిగా ఆయనకోరారు సమితిలోని పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి ఆగా షాహి తమ ప్రభుత్వం విన్స్‌పియర్ గిసియార్డితో సహకరించగలదని తెలిపారు సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి సమర్ సేన్‌కూడా ఆవరణ సౌర్యమైనంతవరకు తమ ప్రభుత్వం ఆయనతో సహకరించగలదని తెలియచేశారు

యుద్ధ నేరస్తుల విచారణకు ట్రిబ్యునల్

హత్యలకు పాల్పడిన వారిపై చర్యగైకొనాలని బంగ్లాదేశ్ ప్రభుత్వ నిర్ణయం

సిల్హెట్ (బంగ్లాదేశ్ ఈశాన్య ప్రాంతం), డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

స్వాతంత్ర్యపోరాటం సందర్భంలో దేశ పౌరులను హత్యచేయడంలో పాకిస్తానీ సైనికులకు తోడ్పడిన రజాకార్లు మతోన్మాదులు మొదలగు యుద్ధనేరస్తుల విచారణకు రంగమును సిద్ధంచేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

వర్షాకాలపు కేంద్రలోనూ ఇటువంటి ట్రిబ్యునళ్లను నెలకొల్పుతామని ఫరీదిగంజ్ జిల్లాలో పాత్రికేయులతో పోలీసులతో ఏర్పాట్లు పూర్తయ్యాయి బంగ్లాదేశ్ ప్రభుత్వం శ్రీ ఫరీదిగంజ్‌ని నియమించారు.

పిల్లలూ, స్త్రీలు సహా నిరపరాధులను హత్యచేసిన ఘాతుకాలు "అలీ బదర్" సభ్యులు సిల్హెట్ జిల్లాలో వివిధ గ్రామాలలో ఇంకా అనేక కార్యకలాపాలను కొనసాగిస్తున్నవి నమ్మదగిన సమాచారం ఉన్నదని ఫరీదిగంజ్ తెలిపారు ఇజ్జత్‌లో దాదాపు [illegible]మంది [illegible] ఉన్నారని భారత సేనల ముక్తివాహిని వారిని విడిపించగలిగింది [illegible] ఆయన చెప్పారు

సిల్హెట్‌లో పరిధి జిల్లాలలో పోలీసులు సిల్హెట్ సబ్ డివిజన్ మిలిటరీ [illegible] ఉంచిన [illegible] తరలించి [illegible] నుండి [illegible] తమ ప్రభుత్వం ఆయనతో సహకరించగలదని తెలియచేశారు

పాక్ ప్రభుత్వానికి ముడుపు ఇచ్చిన ముఠాకోరుల అరెస్టు

ఢాకా, డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ సైనిక ముఠాలో మిలిటరీ అయినా నన్న ఆరోపణపై ఆరెస్టు చేసిన [illegible] వ్యక్తులు పేర్లను బంగ్లాదేశ్ పోలీసు డిటెక్టివ్ [illegible] వెల్లడించింది

ఢాకా విశ్వవిద్యాలయానికి [illegible] డాక్టరేట్ ముస్లిమ్ రహమాన్ మాజీ [illegible] పాక్ [illegible] ప్రభుత్వం అరెస్టయిన వారిలో ఉన్నారు ఈ పార్టీ బంగ్లాదేశ్‌లో నిషేధంలో ఉన్నది.

అడిగింది 3 లక్షల డాలర్లు- చివరకు మిగిలింది సంకెళ్ళు

చికాగో డిసెంబర్ 26 (ఎ పి)

మూడు లక్షల డాలరు ఇవ్వడంగా ఇవ్వాలనీ లేకుంటే 84 మంది ప్రయాణం చేస్తున్న విమానాన్ని పేల్చి వేస్తానని బెదిరించిన పాతికేళ్ళ యువకుడు కిస్మస్ నాడుగురాడు చివరకు బందీ అయినాడు

అతనిపేరు [illegible] హాల్ట్. నిరుద్యోగి సియాటిల్ ఇండియానా పోలిస్ నగరం ఇండియానా యూనివర్సిటీ పూర్వపు విద్యార్థి ఓన్లీయా పోలీస్ నగరంనుండి చికాగోకు శుక్రవారం రాత్రి వస్తున్న విమానంలోని 28మంది ప్రయాణీకులను, ఆరుగురు వైమానిక సిబ్బందిని ఈరు గంటలసేపు తీవ్ర ఆందోళనకు గురిచేసిన హాల్ట్‌ను చికాగో విమానాశ్రయంలో పోలీసులు చివరకు నిర్బంధించారు

విమాన దేహంబట్టి ఉన్న హాల్ట్ తన సూట్ కేసులో చిన్న డైనమైట్లు ఉన్నట్లూ మూడులక్షల డాలర్లు ముట్టజెప్పకుండా చికాగో విమానాన్ని పేల్చివేస్తానని బెదిరించాడని సిఐడి ఉద్యోగులు చెప్పారు

పోలీసులు వచ్చన్ని అతను కోరిన మొత్తం మొదటఅందజేసి, ఆ తర్వాత ఆ యువకుడిని నిర్బంధించారు

విమానంలో దేవమైట్లు ఏవీ కనపడలేదు అతకుముందు హాల్ట్‌కు తెల్లించిన సొమ్మును పోలీసులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు

దేశసమగ్రతా రక్షణకు ఆత్మశక్తి ప్రాధాన్యత

రాష్ట్రపతి గిరి ఉద్ఘాటన

బంగుళూరు డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

దేశసమగ్రతను ప్రతిపైను పరిరక్షించుకొనడానికి ఆత్మవిశ్వాసం ఆత్మశక్తి యొక్క ప్రాధాన్యతను రాష్ట్రపతి శ్రీ వి వి గిరి నేడు నొక్కి చెప్పారు

మంగుళూరు వైద్యనిలయక సంస్థానికి పారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి దేశం ఈ దశలో ముందడుగు వేసినందుకు సంతృప్తిని ప్రకటించారు

పాకిస్తాన్ పాలకులు ఇటీవల మనపై రుద్దిన యుద్ధంలో మన విజయానికి మన సైనికులు ఎహోన్నత శక్తి సాహసాలతోబాటు మన ప్రజల దృఢసంకల్పంకూడా దోహదం చేసినదని రాష్ట్రపతి అన్నారు ఈ పర్యాలలగురోజుల యుద్ధంలో మనం నేర్చుకున్న గుణపాఠం జాతిసమగ్రతనూ పరిపక్వతనూ పరిరక్షించుకొనడంలో ఆత్మవిశ్వాసం ఆత్మశక్తి ప్రధానమైనవన్నదేనని ఆయన వివరించారు

మన ప్రజల స్వభావాన్ని సమృద్ధం చెయ్యడంలో విద్య, ఆరోగ్యం రెండూ చాలా ప్రముఖపాత్ర వహిస్తాయని ఆయన అన్నారు

నిరుపేదలైన కోట్లాదిమందికి ఆరోగ్య నదుపాయాలను కలుగజేయడం మహత్తరమైన సమస్యలని ఆయన అన్నారు

స్వాతంత్ర్యం లభించి 24 సంవత్సరాలైనప్పటికి మనదేశంలోని డాక్టర్లు అనేకులు ఏ బ్రిటిష్ అన్నతులలోనో లేదా అమెరికన్ అనువతులలోనో పనిచెయ్యడానికి పనిచేసారు తప్ప మనదేశంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో పనిచెయ్యడానికి బాగా పనికిరానిస్థితిలో ఉండడం పట్ల రాష్ట్రపతి విచారం ప్రకటించారు

మనకు భారతత్వంగా లభించిన ఆయుర్వేద శాస్త్రాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని, యూనాని, హోమియో వద్దతులనుకూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలనీ అన్ని పద్ధతులను సమన్వయంచేసి సమన్వయ వైద్య విధానాన్ని రూపొందించాలని, తద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో సత్వర బాధానివారణ జరిగే విధంగా చూడాలని ఆయన సూచించారు

పరిగణనకై ప్రపంచ దేశాలకు బంగ్లాదేశ్ ప్రధాని విజ్ఞప్తి

టోక్యో డిసెంబర్ 26 (ఎ పి)

బంగ్లాదేశ్ అవతరించినదన్న యదార్థాన్ని గుర్తించవలసిందిగా బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహ్మద్ నేడు ప్రపంచ దేశాలకు ముఖ్యంగా ఆసియా దేశాలకు విజ్ఞప్తి చేశారు

"ఆసాహి" దాకా విలేకరి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ తాజుద్దీన్ వివరంగా విజ్ఞప్తి చేశారు

ఈఏడాది రైల్వేలకు 17కోట్ల లోటు

కొచ్చిన్, డిసెంబర్ 26 (పి టి ఐ, యు ఎన్ ఐ)

భారత రైల్వేలకు వర్తమాన ఆర్థిక సంవత్సరాంతానికి 16కోట్ల నుండి 17కోట్ల రూపాయలమేర లోటు ఉంటుందని రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ బి ఎస్ డి బాలిగా నేడిక్కడ చెప్పారు

ఏడుకోట్ల రూపాయల లోటుతో గత రైల్వే బడ్జెట్‌ను సమర్పించిన దరిమిలా వయాణీకుల సరుకులరాకాలు పెరిగినదని శ్రీ బాలిగా విలేకరులతో చెప్పారు

దక్షిణ రైల్వేలో ఎక్కువ నష్టం కలుగుతున్నది గత సంవత్సరంవరకు దాదాపు 11కోట్ల రూపాయలవరకు ఉన్న ఈ నష్టం వర్తమాన సంవత్సరం లో 12కోట్లకు తగ్గవచ్చును వచ్చే సం రైల్వే ఆదాయం దక్షిణ మధ్య రైల్వే అదే పరిస్థితిలో లాభాలు ఆర్జిస్తున్నాయని శ్రీ బాలిగా వివరించారు

చైనా అధికార విందునుండి భారత దౌత్యాధికారి వాకౌట్

పెకింగ్, డిసెంబరు 26 (ఎ. ఫి ఐ)

ఉరాక్ ఉన్నతాధికార ప్రతినిధివర్గానికి చైనా ఇచ్చిన అధికార విందు సందర్భంగా ప్రసంగిస్తూ చైనాప్రధాని లిషెన్-నియెన్ భారత దేశాన్ని తూలనాడడంతో మన దౌత్యాధికారి శ్రీ [illegible] మిశ్రా ఆయన నివాసమందు వాకౌట్ చేసారు

బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి సహాయం

ఢాకాలో ధార్ ప్రకటన : కిమ్యూనికేషన్ల పునరుద్ధరణకు తోడ్పాటుపై వివరణ

ఢాకా, డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

యుద్ధ ఖైదీల విషయంలో జెనీవా ఒప్పందం నిబంధనలతోసహా అన్ని అంతర్జాతీయ సాంప్రదాయలను భారతదేశం ఖచ్చితంగా పాటించగలదని విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ పాకిస్తాన్ విధాన కమిటి అధ్యక్షులు డి పి ధార్ నేడు తెలిపారు

ఇక్కడ వర్తిక ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ ధార్ యుద్ధఖైదీల సమస్యను ఇతరసమస్యలతో కలపరాదని అన్నారు భారతదేశం జెనీవా ఒప్పందాన్ని అనుసరించి యుద్ధఖైదీలను తీసుకువలసి ఉంటుందని ఆయన తెలిపారు

బంగ్లాదేశ్‌లో మూకమ్మడి హత్యలను జరిపిన సైనికేతర వ్యక్తులు జెనీవా ఒప్పందం నిబంధనల క్రింద రాజకీయ ఖైదీలని బంగ్లాదేశ్ ప్రభుత్వం అట్టి వారిని క్షమించవచ్చని తాము తలచుకున్నామని ధార్ అన్నారు

బంగ్లాదేశ్ ఆర్థిక పునర్నిర్మాణానికి భారత ప్రభుత్వం తోడ్పడగలదని రోడ్డు రైలు నదీ మార్గాలను అభివృద్ధి పరచడానికి సహాయపడి తామని ధార్ వివరించారు

గడచిన కొన్ని మాసాలలో పాకిస్తాన్ సైనికులు విధ్వంసకారం బంగ్లాదేశ్‌లోని సాంకేతిక సిబ్బందిని మూకమ్మడిగా హత్య చేశారని ఈకారణాన బంగ్లాదేశ్‌లో సాంకేతిక సిబ్బంది కొరత ఏర్పడినదని ధార్ అన్నారు

బంగ్లాదేశ్‌కు అవసరమైన సాంకేతిక సిబ్బందిని ఇవ్వడమేకాక బంగ్లాదేశ్ విద్యార్థులకు భారతదేశంలోని సాంకేతిక సంస్థలలో శిక్షణ సౌకర్యాలను కల్పించగలదని కూడా ఆయన తెలిపారు

బంగ్లాదేశ్‌లో కిమ్యూనికేషన్స్ సౌకర్యాలను పునరుద్ధరించడానికి ఎట్టి సహాయాన్ని భారతదేశం అందివ్వవలసి ఉంటుందో భారత బంగ్లాదేశ్ అధికారులు సమష్టిగా పరిశీలించారు బంగ్లాదేశ్ ఆర్థిక పునర్నిర్మాణానికి వారు బృహత్తర పథకాన్ని సిద్ధం చేయగలరు

ధల్లా, చిట్టగాంగ్ రేవులలో వేసిన మందు పాతరలను ఇప్పుడు తొలగించుతున్నారు అరేవులు పాకిస్థాన్ పోరాటాలకు అర్థమైన త్వరలో చేయగలరు హార్డింగ్ బ్రిడ్జిలకు కూడా త్వరితంగా మరమ్మతులు చేస్తున్నారు

పత్రికా సమావేశంలో సభ్యుడు ఎస్ పి వర్మ ప్రధానకార్యదర్శి ఎస్. డి. ధార్ విదేశ వ్యవహారాలమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి ఆర్ డి సాథె బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతించడానికి ఇక్కడికి వచ్చారు

బంగ్లాదేశ్ ప్రభుత్వం త్వరితగతిన పరిపాలనవ్యవస్థను పునరుద్ధరించడంలో గణనీయమైన అభివృద్ధిని సాధించుతున్నదని తమకు డి పి ధార్ వివరించారు. పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్‌లో ఎంతమంది పౌరులను దండించినదో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇంకా పూర్తిగా వివరాలను సిద్ధం చేయగలగలేదని ఆయన తెలిపారు

పాకిస్తానీలో బంగ్లాదేశ్ ప్రజలను చిత్రవధ జేసినా ఈ దేశంలోని పాకిస్తానీ అల్పసంఖ్యాకులపై బంగ్లాదేశీయులు ప్రతీకారాన్ని తీసుకోకుండుటకు ప్రయత్నించారు

ఒక పత్రికా సమావేశాన్ని బంగ్లాదేశ్ ప్రభుత్వం అభ్యర్థనపై భారత సైన్యం ఇక్కడ ఉన్నదని అది త్వరితంగా లేదా అల్పసంఖ్యాకులతో సహా అందరికీ రక్షణ ఇస్తున్నదని బంగ్లాదేశ్‌లో పౌర వ్యవస్థనుపునర్నిర్మించే పని సైన్యానిది కాదని బంగ్లాదేశ్ పరిపాలనదేనని ఆయన స్పష్టం చేశారు

అవసరానికి మించి ఒక రోజుకూడా బంగ్లాదేశ్‌లో భారత సైన్యం ఉండబోదనీ ఆయన స్పష్టం చేశారు

పాకిస్తాన్‌కు అయుధాల తరలింపు

అమెరికా నౌకాదళానికి చెందిన ఇనూస్ ఇరాన్ ద్వారా పాకిస్తాన్‌కు పెద్ద పెట్టున ఆయుధ సామగ్రిని సరఫరా చేసినదని ధార్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు

ముజిబుర్‌రహమాన్ విడుదలకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉన్నదని ఆయన విడదల అయ్యే వరకు తన కృషిని మానుకోనబోదని ఆయన అన్నారు బిటన్ ఫ్రాన్స్, పోలియోట్ యూనియన్‌లు ముజిబుర్ రహమాన్ విడుదలను కోరాయని ధార్ తెలిపారు

పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ ఎ భుట్టో నమైక్య పాకిస్తాన్ అని అంటూ పుండరాన్ని ప్రసావిస్తూ ఆయన వగటి కలలు కంటూ ఉండవచ్చని ధార్ అన్నారు

పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ సంబంధాలను పెర్పరచుకొనవలసిన్తే భారత దేశానికి ఎట్టి అభ్యంతరం ఉండబోదని ఒక ప్రశ్నకు ధార్ సమాధానం ఇచ్చారు భారత దేశం నుండి దాదాపుదర వివేలమంది శరణార్థులు బంగ్లాదేశ్‌లోని స్వస్థలాలకు వెళుతున్నారని ఎగతా వారుకూడా త్వరలో స్వస్థలాలకు రాగలరని ఆయన అన్నారు

బంగ్లాదేశ్ రక్షణ ఒప్పందాన్ని భారత ప్రభుత్వం చేసుకొనగలదా అని ఒక విలేకరి అడుగగా బంగ్లాదేశ్ కి భారత సైన్యం రక్షాస్త్ర ధారపోసినదని అంతకన్నా గొప్ప ఒప్పందం మరేది ఉండదని ఆయన అన్నారు బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరే పక్షంలో అట్టి ఒప్పందానికి సిద్ధమేనని బిన అట్టి అవసరం ఉండదని తాము భావిస్తున్నామని ధార్ నూచించారు

బంగ్లాదేశ్ నుండి వరుసలు ఎగుమతికి కలకత్తా రేవులో సౌకర్యాలు లభించగలవని కూడా ధార్ తెలిపారు

మానెక్‌షాకు ఢాకాలో ఘన స్వాగతం

ఢాకా డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

భారత్ వదాపవేదాని జనరల్ మానెక్‌షాకు నేడిక్కడ మనస్వాగతమిచ్చారు

విమానాశ్రయంవద్ద వందలాది మంది ప్రజలు "జై బంగా" "ఇండియా బంగ్లాదేశ్ మైత్రి వర్ధిల్లాలి"అని నినాదాలుచేసారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వ రాజకీయ వ్యవహారాలు అబ్దుస్సమద్ బంగ్లాదేశ్‌లో భారత బలాల ప్రధానమైన్యాధికారి లెఫ్టినెంట్ జనరల్ జగజీత్ సింగ్ మరి పలువురు ఉన్నతాధికారులు. బంగ్లాదేశ్ నాయకులు ముక్తివాహిని అధికారులు విమానాశ్రయానికి వచ్చారు

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైన్యాలతో పోరాడినవారిని కలుసుకోవడానికి తాను వచ్చినట్టు జనరల్ మానెక్‌షా అన్నారు.

ఆయన ఇక్కడ రెండురోజులుంటారు. బంగ్లాదేశ్ తాత్కాలికఅధ్యక్షుడు సయ్యద్ నజ్రుల్ ఇస్లామ్ మంత్రివర్గసభ్యులు జనరల్ మానెక్‌షా కలుసుకుంటారు

పాకిస్తాన్ రాజకీయ నాయకులతో భుట్టో మంతనాలు

న్యూఢిల్లీ డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్‌లోని వివిధపక్షాల రాజకీయ నాయకులను చర్చలకై అధ్యక్షుడు భుట్టో ఆహ్వానించారని పాక్ రేడియో వ్యాఖ్యానించింది.

ఆ నాయకులు నేడు, రేపు భుట్టోతో చర్చలు జరుపుతారు

సిల్హెట్ జిల్లాలో పాలనా వ్యవస్థ పునరుద్ధరణ

అస్సామ్‌నుండి 75 వేలమంది శరణార్థులు తిరిగి వచ్చారని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

సిల్హెట్ డిసెంబర్ 26 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌లోని సిల్హెట్ జిల్లాలో ప్రజా జీవనం మామూలు స్థితికి తిరిగి చేరుకుంటున్నది

జిల్లాలోని మొత్తం 32 పోలీసు స్టేషన్లు కొద్ది పాటి సిబ్బందితో తిరిగి పనిచేయడం ప్రారంభమైనట్లు అధికార ప్రతినిధి ఒకరు తప్పాయి పోలీసులకు ముక్తి వాహినిసభ్యులు తోడ్పడుతున్నారు

అన్ని బోట్లు దుకాణాలను తెరవాలని వ్యాపారస్థులకు పంచాయితీలలో విన్నవించుకున్నారు

జిల్లాలో ఉన్న బ్యాంకులను రేపు తెరుస్తారనీ మామూలు కార్యకలాపాలను ఆనవరి ఒకటవ తేదీనుండి తిరిగి ప్రారంభిస్తారని అధికార ప్రతినిధి తెలిపారు

మేమాలయి అస్సాం రాష్ట్రంలోని శరణార్థుల శిబిరాలనుండి 76 వేల మంది శరణార్థులు యీ జిల్లాకు తిరిగి వచ్చారని ఆ ప్రతినిధి పేర్కొన్నారు

సిల్హెట్ జిల్లాలో వివిధ కేంద్రాలవద్ద సిల్హెట్ పట్టణానికి ఢాకాకు వర్తక కిటికీ కమ్యూనికేషన్ సంబంధాలు సిల్హెట్‌నుండి పునరుద్ధరించడంవల్ల పరిపాలనా వ్యవహారాలు పాలీగా పొగడానికి సిద్ధమవుతున్నవి

[illegible] సంబంధించిన [illegible] విలేకరుల బృందంతో బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి మాట్లాడుతూ, బాండ్‌హార్ [illegible] నుండి ఢాకాకు బయలుదేరి వెళ్ళింది

కలకత్తా-ఢాకా మధ్య విమాన సర్వీసులు

కలకత్తా, డిసెంబర్ 26 (పి టి ఐ)

కలకత్తా-ఢాకా మధ్య విమాన సర్వీసులు నేడు పునరుద్ధరించబడ్డాయి

[illegible]లో భారత-పాకిస్తాన్ సంపూర్ణ [illegible] తరువాత ఢాకా కలకత్తా మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయాయి

కేంద్ర ముఖ్యమంత్రి సిద్ధార్థశంకర్ రాయ్ [illegible] ఢాకా [illegible] విమాన సర్వీసులు [illegible] ఢాకా [illegible] నుండి ఢాకాకు బయలుదేరి వెళ్ళింది

బంగ్లాదేశ్ గుర్తింపునకై తమ ప్రభుత్వాలకు బిటన్, ఆస్ట్రేలియా మాజీదౌత్యవేత్తల విజ్ఞప్తి

ఢాకా డిసెంబర్ 26 (యు. ఎన్ ఐ)

బంగ్లాదేశ్ గుర్తింపును [illegible] పరిశీలించగలదని [illegible] ప్రెసిడెంట్ మాజీ డిప్యూటీ మైనిమిషనర్లు నేడు తమ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినట్టు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది

కామన్‌వెల్త్ దేశాలు గుర్తింపు విషయంలో [illegible] ప్రకటించినప్పటికీ [illegible] పేరు తమ దేశాలకు ఎంపిక కిబుల్స్‌లో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వంలో అధికారంగా [illegible] నుండి [illegible] బంగ్లాదేశ్‌లో భారత సైన్యం [illegible] తమ ప్రభుత్వం [illegible] చేశారు

కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో యువకులకు మైనారిటీలకు ప్రాధాన్యత

పి.సి.సి. అధ్యక్షుడు నరసారెడ్డి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్, 26 (యుఎన్ఐ)

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేసేటపుడు యువకులకు, స్త్రీలకు, మైనారిటీలకు బలహీన వర్గాలకు తగినంత ప్రాతినిధ్యం కల్పిస్తామని రాష్ట్ర అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. నరసారెడ్డి అన్నారు.

ఈ విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ మొత్తం 287 స్థానాలకు పోటీ చేస్తుందని, ఏ పార్టీతోను పొత్తుపెట్టుకోదని ఆయన ప్రకటించారు.

అభ్యర్థులను ఎన్నికచేసే కార్యక్రమాన్ని ఎలా ఎంపిక చేయాలనే విధానం ఇప్పటికే రూపొందించినట్లు డిసెంబర్ 15 నాటికి అభ్యర్థుల జాబితాను ఎఐసిసికి పంపుతామని భావిస్తున్నామని ఆయన తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులుగా నిలబడగోరే కాంగ్రెస్ వాదులు పార్టీ తమను ఎంపిక చేయని పక్షంలో ఇండిపెండెంట్లుగా పోటీ చేయబోమని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వవలసిఉంటుందని శ్రీ నరసారెడ్డి తెలియజేశారు.

గత ఎన్నికలలో అనేకమంది కాంగ్రెస్ వాదులు తమకు కాంగ్రెస్ టికెట్లు లభించని కారణంగా

పూలిక్ ప్రభృతుల అరెస్టుపై పాక్ నాయకుల కంగారు

కరాచీ డిసెంబర్ 26 (ఎ పి)

పూర్వపు తూర్పు పాకిస్తాన్ గవర్నర్ డాక్టర్ ఎ ఎమ్ మాలిక్ తూర్పు పాకిస్తాన్‌లో పాక్ సైనికులు భారత సైన్యానికి లొంగిపోయే వరకు అక్కడ పనిచేసిన మంత్రివర్గమూ, తదితర అధికారులపై బంగ్లాదేశ్ ప్రభుత్వం న్యాయ విచారణ జరుపు నిమిత్తం అరెస్టు చేయడం పట్ల పాకిస్తాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు నేడు రావల్పిండిలో తన అసంతృప్తిని వ్యక్తం చేశారు

ఇదివరలో అందిన వార్తలనుబట్టి డాక్టర్ మాలిక్ తదితర అధికారులు ఢాకాలోని ఇంటర్ కాంటినెంటల్ హోటల్‌లో ఉన్నారని తెలియచున్నదనీ అయితే ఆ తర్వాత భారత సైన్యం వారిని అక్కడ నుండి కంటోన్మెంటుకు తరలించి వేసినదనీ ఆయన అన్నారు

భారత సైన్యం డాక్టర్ మాలిక్ తదితరులను బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వారు జెప్పుటంపట్ల తమ దిగ్భ్రాంతిని వెలిబుచ్చామని జెనీవా ఒప్పందం పరిధిలో వారి ప్రాణాలను రక్షించ వలసిన బాధ్యత భారత ప్రభుత్వానిదే అవుతుందని ఆయన అన్నారు

పాకిస్తాన్ ప్రభుత్వం జేనీవాలోని అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థకూ కొన్ని అగ్ర రాజ్యాలకూ ఈ విషయంలో విజ్ఞప్తి చేయడం జేసిందని కూడా ఆయన చెప్పారు.

విజయవాడలో అరవింద ఘోష్ విశ్వవిద్యాలయ స్థాపన యత్నం

విజయవాడ డిసెంబర్ 26 (పి టి ఐ)

పాండిచేరీలోని శ్రీ అరవింద ఆశ్రమములో శిక్షణ పొందిన శ్రీ వి సదానంద అంధ్ర ప్రాంతంలో ముఖ్యంగా విజయవాడ నగరంలో అరవింద ఘోష్ పేరుతో ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించటానికి తగు అవకాశాలను అన్వేషిస్తున్నారు

ఈ విశ్వవిద్యాలయాన్ని పాండిచేరిలోని స్థాపించాలని మొదట నయత్నించారు కాని అరవిందఘోష్ పేరిట స్థాపించటంవల్ల కొన్ని అర్థంతరాలు ఏర్పడిన కారణంగా శ్రీ సదానంద ఆ ప్రయత్నం విరమించుకున్నారు

వచ్చే ఆగస్టు 15 నున్న25వ స్వాతంత్ర్య దినం కావటమూ అదే తేదీ శ్రీ అరవింద ఘోష్ జన్మతేదీ కావటమూ కారణంగా విశ్వవిద్యాలయాన్ని గ్రాంట్లు కమిషన్ జాతీయ స్థాయిలో దక్షిణప్రాంతంలో ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించటం యుక్తమని ఆయన అన్నారు

స్థాపించనున్న ఈ విశ్వవిద్యాలయం మిగతా విశ్వవిద్యాలయాల వంటిదిగాకాక విద్యార్థులూ ఉపాధ్యాయవర్గము మొత్తంగా ఒక ప్రత్యేక సమాజంగా నివసిస్తూ శ్రీ అరవిందఘోష్ ప్రవచనాల ఆధారంగా విశ్వవిద్యాలయ విద్యలో కొత్త మార్గాలను సరించి మిగతా విశ్వవిద్యాలయాలపై దక్కనివ్రభావాన్ని కలుగజేసేటట్లు రూపొందించాలని శ్రీ సదానంద భావిస్తున్నారు

శ్రీ అరవింద ఆశ్రమంలోని "మాత" ఈ ప్రతిపాదనపట్ల తన దీవెనలందజేశారని ఆయన చెప్పారు.

మంథెన సమితిగ్రామాల హరిజనులకు గృహనిర్మాణం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, డిసెంబర్ 26

కరీంనగర్ జిల్లా మంథెన పంచాయతీ సమితికి చెందిన కల్వకర్తి, జూలపల్లి, జనగాం, ఓదేడ్, కేశనపల్లి మొదలైన గ్రామాలకు చెందిన 141 హరిజన కుటుంబాలకు ఇటీవల ఇళ్ళస్థలాలు కేటాయించారు

కరీంనగర్‌లోని జిల్లా హరిజన, గిరిజన సహకార హౌసింగ్ సొసైటీ వారు కల్వకర్త జూలపల్లి గ్రామంలోని 64 హరిజన కుటుంబాలకు గృహనిర్మాణానికై ఒక్కొక్కటికి 1800 రూపాయల వంతున రుణాలు ఇచ్చారు కాంగ్రెస్‌పక్షంలో గృహాలు నిర్మించి హరిజన కుటుంబాలకు స్వాధీనం చేసారు

క్యాన్సర్ చికిత్సకు ఉపకరించే ఓషధులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (పి టి ఐ)

మనదేశంలో లభించే కొన్ని ఓషధులు క్యాన్సర్ చికిత్సలో మంచి గుణమిస్తున్నట్టు పరిశోధనలలో రుజువైనది

క్యాన్సర్ చికిత్సతో మూలికల ఉపయోగం గురించి దేశీయౌషధ పరిశోధన సంస్థ నివేదికలు సాగిస్తున్న పరిశోధనలో ఈ విషయం వెల్లడైనది అమెరికా జాతీయ పరిశోధనా సంస్థ ఆర్థిక సహాయంతో ఈ పరిశోధన కొనసాగిస్తున్నారు

మూడు రకాల ఓషధులనుండి తీసిన రసాయనిక పదార్థాలు 'కాక్ టూనుక్' క్యారిస్లో నర్కోమా అను రెండు రకాల క్యాన్సర్ రకాలతో మంటిగుడ్డలను పెంచుతున్నట్టు జంతువులకు చేసిన చికిత్సలో రుజువైనది

పరిహేను పందల ఓషధులతో ఈ నివేదికలు 1240 పరీక్షలు నిర్వహించారు వీనిలో 44 ఓషధులు ఈ చికిత్సకు ఉపకరించే లక్షణాలు గోచరించాయి

అర్నికా థియానో బిలిస్ కాక్యులిస్ పెండులస్, ఇపోనియానియరే అను గ్రీకు పేర్లు గల భారతీయ ఓషధులలో క్యాన్సర్ చికిత్సకి ఉన్నట్లు ఈ పరీక్షలలో నిర్ణయించినట్లు దేశీయౌషధ పరిశోధనా సంస్థ డైరెక్టర్ ఏ జి కార్ చెప్పారు

కోరుట్ల జూనియర్ కళాశాల విద్యార్థిసంఘం

కోరుట్ల డిసెంబర్ 26

కరీంనగర్ జిల్లా కోరుట్ల గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘానికి ఇటీవల ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాద్ ఎవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. సదాశివం పాల్గొంటోన్నవం చేసారు ఈ సందర్భంగా పిల్లాట చేసిన సమావేశానికి డాక్టర్ దివాకర్ వేంకటావధాని అధ్యక్షత వహించారు

కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని సత్యనారాయణరావు కమిటీ నివేదిక సమర్పించారు

ఈ కార్యక్రమాలకు సంఘం కార్యవర్గ సభ్యులుగా పాల్గొన్నారు

అధ్యక్షుడు కె జగన్మోహనరావు ఉపాధ్యక్షుడు ఎ పోశంరావు కార్యదర్శి కె సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎమ్ ఎ రఫీక్ సాంస్కృతిక కార్యదర్శి టి. జగన్ మోహన్ అథ్లెటిక్ కార్యదర్శి గంగాధర్ సాహిత్య కార్యదర్శి ఉత్తర్ ప్రసాద్

కార్యదర్శికి కళాశాలకు పంపిన సమర్పణ చేసారు

స్వేచ్ఛతో కూడా వచ్చిన బీడీలు

కుష్టియా బంగ్లాదేశ్ డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

పది సంవత్సరాల అనంతరం ఈ కుష్టియా పట్టణంలో బీడీలు పునః ప్రవేశం చేశాయి

పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ దాదాపు 10 సంవత్సరాల క్రితం భారతదేశంనుండి బీడీ దిగుమతిని నిషేధించాడు. పాకిస్తాన్‌లో సిగరెట్ల అమ్మకాన్ని అభివృద్ధి చేయాలనే ఆశయంతో ఈ నిషేధం అమలు జరిగింది కాని మామూల పద్ధతిలో బీడీలపై మమకారాన్ని పోగొట్టలేకపోయే లేదు

కుష్టియా సందర్శించిన యు ఎన్ ఐ ప్రతినిధి బంగ్లాదేశ్ విముక్తి అనంతరం మరల భారతదేశపు బీడీలను పాకిస్తాన్‌లో కొనే సత్యపిగా పొగ తాగుతున్న వినియోగదారులు బాగా సంతోషించారు.

"భారతదేశం మాకు స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టటమేకాక మా కోరికతో ఇష్టమైనా చాలా కాలంగా లభించని బీడీలను మాకు మరల లభించజేసింది ఎంతకాదన్న సిగరెట్లు బీడీలంత రుచిగా ఉండవు" అన్నారు అక్కడి వారు

మూడు నాలుగు రోజుల క్రిందటి నుండే మార్కెటు బీడీలు తిరిగి తమ పట్టణంలోకి వచ్చాయని. అయితే అవికావలసినన్ని ఇంకా లభ్యం కావటలేదనీ వారన్నారు

కోమటిపల్లిలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ

వరంగల్ డిసెంబర్ 26

వరంగల్ జిల్లా మానుకోట తాలూకా కోమటిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరాయణస్వామి దేవాలయ పునర్నిర్మాణ కమిటికి ఇటీవల ఈ కింది వారిని వరంగల్‌లోని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నియమించారు

శ్రీయుతులు శ్రీనివాసాచార్యులు, బి రామానుజాచార్యులు బి వరదాచార్యులు ఎన్ వి ఎస్ అళహసింగరభట్టర్, బి. లక్ష్మీనారాయణ.

మిశ్రమ ప్రభుత్వ ప్రసక్తి లేదని బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి స్పష్టీకరణ

ఢాకా డిసెంబర్ 26 (యు ఎన్ ఐ పి టి ఐ)

గత ఎన్నికలలో 90 శాతం సీటులు నాన్ని అవామీలీగ్ పొందినది కనుక మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పక్షం లేదని బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి శ్రీ తాజుద్దీన్ అహమద్ ఒకటి చారు బంగ్లాదేశ్ జాతీయ అవామీలీగ్ కోరిన ప్రకారం తిరిగి ఎన్నికలను జరిపించే ప్రసక్తి కూడా లేదని నిన్న ఒక పత్రికాగోష్ఠిలో పాల్గొనగా ఆయన అన్నారు

అయితే అభివృద్ధి సంప్రదింపుల సంఘం ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వం అన్ని ప్రజాస్వామ్య పక్షాల సహకారాన్ని పొందగలదని ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ జాతి అభివృద్ధికి అనుగుణంగానే ఉండగలదనీ ఆయన అన్నారు

తమ విదేశాంగ విధానం అన్నిదేశాలతోనూ "శాంతియుత సహజీవన" అని ప్రధాన మంత్రి నిర్వచించారు బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించవలసిందిగా అయన ప్రపంచ దేశాలన్నిటినీ అభ్యర్థించారు. చైనా వైఖరిని వస్తువినూ సరాసరి సామ్రాజ్యవాదంతో పోరాటం సాగిస్తున్న చైనాజాతి మహత్తరమైన జాతి అనీ బంగ్లాదేశ్ విషయంలో చైనా నాయకుల వైఖరిని మార్చుకునే విధంగా చైనా ప్రజలు ఒత్తిడి తేవాలని ఆయన చైనా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

దేశ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణంలో అంతర్జాతీయ ఆర్థికసహకారం సంతోషంగా స్వీకరింపగలనని. అయితే విదేశీ సహాయ సోరాటాన్ని వ్యతిరేకించిన దేశాం నుండి మాత్రం సహాయం తీసుకోమని ఆయన స్పష్టంచేశారు

ఒక వర్షాకు సమాధానం చెప్పుతూ, తదితర ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం, తిరిగి వస్తున్న లక్షలాది మంది శరణార్థుల పునరావాసం మొదలైన తక్షణ సమస్యలు అనేకం ఉండగా ఇప్పుడు మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు ప్రసక్తి లేదని. వర్గాల అభివృద్ధికి అనుగుణంగా మా తన రాజ్యాంగాన్ని త్వరలోనే రూపొందిస్తామని ఆయన అన్నారు

ప్రభుత్వానికి విద్యార్థి కార్యాచరణ సంఘం నాయకుల మద్దతు

కేంద్ర విద్యార్థికార్యాచరణ సంఘం నాయకులు నలగురు నేడు బంగ్లాదేశ్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని ప్రకటించారు

మిన్న ఒకపత్రికా గోష్ఠిలో పాల్గొంటూ వారు బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కనుక తాము ప్రజలలో భాగమే కనుకనూ దేశపు పునర్నిర్మాణంలో ప్రభుత్వంతో సహకరించవలసిన బాధ్యత తమపైన కలదని వారన్నారు

ఈ నాయకుల పేర్లు శ్రీ షాజహాన్ సిరాజ్ శ్రీ మాజిఆలం సిద్దికీ శ్రీ అబ్దుల్ ఖుద్దూసి మజన్ శ్రీ ఎ ఎన్ ఎం అబ్దుర్ రబ్

ముజీబ్ విడుదల కృషికై ప్రపంచదేశాలకు విజ్ఞప్తి

వర్గీకరం గృహనిర్బంధంలో ఉన్న బంగబంధు షేక్ ముజీబుర్‌రహమాన్ విడుదలకు కృషి చేయవలసిందిగా ప్రపంచంలో ప్రజాస్వామ్య, శోషణను దేశాలన్నిటికీ బంగ్లాదేశ్ విద్యార్థి సంఘం విజ్ఞప్తి చేసినది

విద్యార్థిసంఘ అధ్యక్షుడు శ్రీ నూరుల్ ఇస్లామ్ పత్రికలకు విడుదల చేసిన ఒక వ్రాతకటనలో మన మధ్య బంగబంధును కాని తెచ్చుకొనడానికి అన్ని పార్టీలూ సమైక్యకృషి సాగించాలని సూచించారు. విముక్తి పోరాటంలో సహకరించిన భారత ప్రజలకూ తమ కృతజ్ఞతలు తెలుపుతూ అమరత సామాజ్యవాదాన్ని, ఆ సామాజ్యవాదానికి సహకరించే నామమాత్రపు విప్లవ సిద్ధాంతాలు చేస్తున్న చైనా నాయకత్వాన్నీ విమర్శించారు

ఛిన్నాభిన్నమైన మాతృదేశ పునర్నిర్మాణ కృషిలో పాలుపంచుకునే అవకాశాన్ని అన్నిరాజకీయ పార్టీలకూ పోరాటంలో పాల్గొన్న వారందరికీ కల్పించాలని ఆయన వర్గాన్ని అభ్యర్థించారు

అల్లరిచేసే పార్టీవారందరినీ, శత్రువు ఏజంట్లనూ వెట్టుకోవడానికి వర్గీకరణ ప్రత్యేకదళాన్ని రూపొందించాలని కూడా ఆయన కోరారు. వర్గీకరణ ప్రభుత్వోద్యోగులందరినీ పరీక్షలేయాలనీ జాతీయ ప్రధాన దళంలో గెరిల్లాలందరూ సహకరించాలని కూడా ఆయన సూచించారు

విద్యావిధానాన్ని సమగ్రంగా సమీక్షించాలని విద్యారంగాన్ని అన్నింటినీ వెంటనే తిరిగి ప్రారంభించాలని కూడా ఆయన కోరారు తమ పథకం ప్రకారం త్వరలో 1970 దాదాపు 60 వేల మంది గెరిల్లాలు ఉన్నారని ప్రభుత్వం కోరితే ఆయుధాలను అప్పగిస్తామనీ ఆయన అన్నారు

బంగాదేశ్ సైన్యంలో పనిచేయడానికి గెరిల్లాలకూ సాంకేతిక పోరాటకులకూ అవకాశం కలగజేయాలనీ ఆయనకోరారు

మహమ్మదాబాద్‌కు నీటిసరఫరాకై బావి త్రవ్వకానికి నిధులు

వర్గి డిసెంబర్ 26

వర్గి పంచాయతీసమితికి కొందిన ఏడవ స్థాయి సంఘసమావేశం ఇటీవల రూప్‌ఖాన్ పేట్‌గ్రామ సర్పంచ్ శ్రీ గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది

నందర్గి మహమ్మదాబాద్ గ్రామాలలో మంచి నీటిసరఫరా పథకంక్రింద రెండు బావుల త్రవ్వకానికి 40వేల రూపాయలు. ముజాహిద్‌పూర్ వర్గి గ్రామాలలోని పెద్దాలకుంటలు వెనుకబడిన తరగతుల పనివారిగృహంలో పాత పొయ్యగితోపాటు ఇతర పరికరాలు కొనుగోలుకుగాను 3వేల రూపాయలు, చిన్నతరహా నీటిపారుదల పథకంక్రింద షేక్‌పల్లి గ్రామంలోని రెడ్డు మరమత్తుకై 3వేల రూపాయలు వర్గివంతాయతీసమితి జనాన్లు డ్రైవర్లకు దునులకై 691 రూపాయలు కుట్టుమిషన్ల మరమ్మతుకు 60 రూపాయలు. మరికల్ గ్రామంలోని కుట్టు కేంద్రానికి 200 రూపాయలు మంజూరుచేసారు

మాదారం బండియెల్కతర్గ పాలమూరు, రెడ్డిపల్లిగ్రామ పంచాయతీల 1971-72 బడ్జెట్‌లను సమావేశం ఆమోదించింది

సమావేశానికి హాజరైనందుకు గాను సభ్యులకు లభించే గౌరవవేతనాన్ని రక్షణ నిధికి విరాళం ఇచ్చారు

COMPANY NOTICE

THE SAHAYAK FINANCE AND INVESTMENT CORPORATION LTD.

3-6-284 Himayatnagar, Hyderabad.

Shareholders are informed that the Delhi High Court has in granting stay of operation of the order of the Company Law Board in the Appeals under Section 111 of the Companies Act, 1956, by Sri K. Ranga Rao and Sri T. Suryanarayana directed postponement of the Annual General Meeting called for the thirtieth December 1971 and that therefore there will be no meeting on the thirtieth instant.

R. PADMANABHAN,
Managing Director.

26th December, 1971.

చికిత్సకు లాభంలేదని వదిలివేయబడిన పురాణ వ్యాధులకు ప్రత్యేక చికిత్స

శ్రీలకు సంతాన నిరోధక మార్గమునకు అపూర్వము అద్భుతమైన చికిత్స అన్ని పురాణ వ్యాధులు, ఎర్రటను, ఎప్పుడును పరిదేతను నివారణకు అసాధ్యమయిన దీర్ఘవ్యాధులు

బాధ్యతతో అతిస్వల్పకాలములో సులభయోగముతో నివారించబడును

గర్భిణీ స్త్రీలకు మరియు సంతాన నిరోధమును కోరు స్త్రీలకు ప్రత్యేక సదుపాయములు కష్ట ఓపిక లేకుండా అతిసులభ మార్గమున ఎట్టి శ్రమలేకుండా గర్భ నిరోధకమునకు

అత్యద్భుతమయిన ప్రకృతి సిద్ధమగు మార్గము అవల బిడబడును నిశ్చితముగా జయప్రదకరమైన మార్గము

నిర్ణీత సమయములో లేక పూర్తి కాలములో పని చేయుటకు స్త్రీలు కావలెను

వయోనిర్ణయము లేదు దరఖాస్తుదారులకు కాలనిర్ణయము:- ప్రతి సోమ, మంగళ బుధ గురు వారములు రోజులో

ఉదయం 10.00 గంటల లగాయతు 12.30 గంటల వరకు అస్వతి కాలము సా. 5.00 గం. ల మొదలు 9.30ల వరకు.

మోడరన్ క్లినిక్

మామూ. 65 వెనుక: హబీబ్‌నగర్ బౌరస్తా ముల్లేపల్లి రోడ్ హైదరాబాద్-1 ఫోన్: నెం. 68087

(Khan & Sons)

సూపర్ బజారు – హైదరాబాద్

సూపర్ బజారు శాఖల దిగువ పేర్కొన్న తేదీలలో పారిశ్రామిక నిల్వల లెక్కలు చూడటానికి మూసి ఉంటాయి

హైదరాబాద్ సూపర్ బజారు

వస్త్రాలు, బొమ్మలు } డిసెంబర్ 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు

కాస్మెటిక్స్, జనరల్ మర్చండైజ్ } డిసెంబర్ 29వ తేదీ 30వ తేదీ

అన్ని ఇతర శాఖలు గోసరిసివిన్, కూంగాయలు, పండ్లు, నూనెలు, కొమ్ములు, కెల్ సర్వీసు సెంటర్లు } డిసెంబర్ 31వ తేదీ

పాతనగరం మలక్‌పేట సికింద్రాబాద్ సూపర్ బజారు } డిసెంబర్ 30వ తేదీ 31వ తేదీ

మేనేజింగ్ డైరెక్టర్

టెలిఫోన్: 74591 GRAMS: SICAL

సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రైవేట్ లిమిటెడ్

7-3-691&692 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-3

* జి. ఐ. అండ్ ఎమ్. ఎస్ పైపులు
* "కెమ్‌ప్లాస్ట్" పివిసి రిజిడ్ పైపులు
* "ఫినోలెక్" పి.వి.సి కేబుల్స్
* "తోషిబా ఆనంద్" ఫ్లోరసెంట్ ట్యూబులు లాంప్స్
* "డి. ఎమ్. ప్లెక్సిబుల్" పి.వి.సి కిచెన్ సింక్స్
* "కలర్ సెమ్" పెయింట్లు
* "వెంబానంద్" తెల్లసిమెంట్
* "హోప్స్" మెటల్ విండోలు
* "బిన్నీ" రైస్ ప్లాంట్స్

సరసమైన ధరలకు లభిస్తాయి

(ARTEX)

జాతీయ రక్షణనిధికి విరాళాలు

భూపాలపూర్ డిసెంబర్ 26

ఆదిలాబాద్ జిల్లా భూపాలపూర్‌లో ఇటీవల వివిధ సంస్థలు, వర్తకసముఖులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ కిషన్ సిద్ధారెడ్డి సమావేశానికి విచ్చేసారు వివిధ సంస్థలు, స్థానిక వర్తకులు జాతీయ రక్షణనిధికి విరాళముగా ఇచ్చిన 9 వేల రూపాయలు మంత్రి శ్రీ సిద్ధారెడ్డి సమర్పించారు

నారాయణపేట పౌరుల విరాళం

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో రక్షణనిధికి విరాళముగా ఇంతవరకు 60 వేల రూపాయలు సేకరించారని మక్తల్ తాలూకాలో ప్రతిపౌరుడు ఒక్కొక్క రూపాయివంతున విరాళం ఇస్తున్నారనీ దేశరక్షణ సైన్యం ఉపయోగానికై 8 లక్షల 5 వేల రూపాయలు సేకరించి "సైబయర్‌టాక్" ఉపయోగానికి ఇచ్చామనే లక్ష్యంతో విరాళాలు సేకరిస్తున్నారనీ దివ్యాటి పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ డి. ఎస్ బాపాయి తెలియచేసారు

ఎడపల్లి సమితి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రేణుకాదాస్‌రావు తమ నెలజీతం గౌరవ వేతనము 200 రూపాయలు రక్షణనిధికి విరాళంగా ప్రకటించారు సమితికి చెందిన ఇద్దరు కోఆప్ట్ సభ్యులు 100రూపాయల వంతున విరాళం ప్రకటించారు మి డి వో శ్రీ డి ఆర్ గోపాలస్వామి తమ ఒకరోజు వేతనమును విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించారు. రక్షణనిధికి 12 వేల రూపాయలు సమితి సభ్యుల విరాళంగా సేకరించాలని సమావేశం నిర్ణయించింది

నాంపల్లి జూనియర్ కళాశాల విరాళం

నాంపల్లిలో ప్రభుత్వ కాంతర జూనియర్ కళాశాల విద్యార్థులు రక్షణనిధికి విరాళముగా రూ 1967-67 పైసలు సేకరించారు ఈ మొత్తాన్ని కళాశాల విద్యార్థి వినిపాల్ శ్రీ కె వెంకటాచారి జాతీయ రక్షణనిధికి పంపారు

కళాశాల సిబ్బంది సమావేశం శ్రీ కె వెంకటాచారి అధ్యక్షతన నిర్వహించి తమ ఒకరోజు వేతనమును రక్షణనిధికి పంపాలని తీర్మానం ఆమోదించారు

గిద్దలూరు పంచాయతీ సమితి

గిద్దలూరు పంచాయతీ సమితి కొందిన కొవ్వలోగ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ ఒకరోజు వేతనమును రక్షణనిధికి సమర్పించాలని నిర్ణయించినట్లు పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి సి వీరయ్య వ్రాసారు

కరీంనగర్

కరీంనగర్‌లోని గ్రేయిన్ మార్కెటింగ్ గ్రామాలయందు రక్షణనిధికి 78వ రూపాయల బ్యాంక్ డ్రాఫ్ట్ ప్రధాన మంత్రికి పంపారు

వ్యవసాయశాఖ సహాయ అధికారుల సంఘం, కరీంనగర్ యూనిట్ సభ్యులు ఇటీవల సమావేశమై తమ ఒక రోజు వేతనమును రక్షణనిధికి పంపాలని నిర్ణయించారు

కరీంనగర్ జిల్లా కొండూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు 216 రూపాయలు రక్షణనిధికి విరాళముగా జిల్లా కలెక్టర్‌కు అందజేసారు.

నహకార భూమితనఖా బ్యాంక్ విరాళం

మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో నహకారభూమి తనఖా బ్యాంక్ నిర్వహణ సమావేశం గత సోమవారం జరిగింది శ్రీ దేవరాజుల రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. సభ్యులకు 1970-71సంవత్సరంలోపల్చిన లాభమునుండి కనీ భాగం జాతీయ రక్షణ నిధికి విరాళముగా ఇవ్వడానికి తీర్మానం ఆమోదించారు

మంజీరా నీటి సరఫరా సిబ్బంది సంఘ విరాళం

హైదరాబాద్‌లో జరిగిన మంజీరా నీటి సరఫరా సిబ్బంది సంఘ కార్యవర్గ సమావేశంలో సిబ్బంది తమ ఒక రోజు వేతనమును రక్షణనిధికి విరాళముగా వసూలు చేయడానికి నిర్ణయించారు

నిజామాబాద్

బోధన్, బాన్సువాడ తాలూకాగీర పారిశ్రామిక కార్మికసంఘం జాతీయ రక్షణ నిధికి విరాళముగా 116 రూపాయలు వసూలు చేసి నిర్ణయించినట్లు జిల్లాకలెక్టర్‌కు సంఘాధ్యక్షుడు శ్రీ బందూరు సాయిగౌడ్ తెలియచేసారు

నిజామాబాద్‌లోని మైత్రి యువజన సంఘం వారు రక్షణనిధికై రూ 702-50 పైసలు ప్రధానమంత్రికి పంపారు.

ఆర్మూరులోని సహకార మార్కెటింగ్ సొసైటి డైరెక్టరు సమావేశానికి హాజరైనందుకు లభించే గౌరవభృతి సొసైటి సిబ్బంది తమ ఒకరోజు వేతనము 201 రూపాయలు సొసైటి అధ్యక్షుడు శ్రీ అన్నారావు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు

అచ్చంపేట సమితి

అచ్చంపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు తమ ఒక నెల గౌరవ వేతనమును జాతీయరక్షణనిధికి విరాళముగా ప్రకటించారు

లింగాలలోని ఒకానొక సమావేశములో శ్రీయుతులు బార్దన శాయం 124 రూపాయలు ఎమ్ ఆ బయ్య 116 రూపాయలు ఎమ్ కిష్టారెడ్డి 116 రూపాయలు రాష్ట్ర అటవీశాఖ మంత్రికి రక్షణనిధి విరాళముగా సమర్పించారు

పంచాయతీ సమితి సభ్యులు సమావేశానికి హాజరైనందుకు లభించే గౌరవ వేతనమును నాగర్‌కర్నూల్‌లోని అటవీశాఖ ఉద్యోగులు తమ ఒక రోజు వేతనమును రక్షణనిధికి విరాళముగా పంపడానికి నిర్ణయించారు.

JAISONS -1259-TEL

జోగిపేటలో శ్రీ వాణిక్య ప్రభు ఉత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

జోగిపేట డిసెంబర్ 26

మెదక్ జిల్లా జోగిపేటలో ప్రతి యువజన మండలి ఆధ్వర్యాన మాణిక్యప్రభు ఉత్సవాలు గత నెల 28వతేదీ నుండి వారంరోజులపాటు జరిపారు ఈ సందర్భంగా ప్రతిరోజు పూజలు హరికథ పురాణకాలక్షేపములు కీర్తనలు జయప్రదంగా జరిగాయి ఆఖరిరోజున అన్నదానం చేసారు.



తలనొప్పి బిళ్ళను వేసుకొనులేక రయవరి మీరు ఎన్ని సార్లు తలనొప్పిని ఎక్కువ వేసు అనుభవించేరు?

అవేదన్ మీ తలనొప్పికి విరాయమైనది. ఎండిన్ పి, ఆస్పిరిన్ ఆశ్చర్యకరమైన ఎనెర్గ ఉంది.

ఆశ్చర్యకరమైన ఎనెర్గగల అవేదన్ తలనొప్పి, జలుబు జ్వరాలకి విరాయమైన, నిశ్చయమైన ఉపశమనమును కలిగిస్తుంది.

TIT SARABHAI CHEMICALS

Sarabhai HPMA 67/70-TEL

Stronachs G. 3 71

పోటీ ముఖ్యంగా ఎంచేజీనుల కోసం ఫావర్-లూబా





ఫావర్-లూబా అండ్ కం. లిమిటెడ్ • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

Prabhat

2వ వారం

ఉదయం 11-30 గంటలకు

దేవదాసు

నాగేశ్వరరావు సావిత్రి

సుదర్శన్ (ఎయిర్ కూలర్) హైదరాబాద్

27 28, 29 30 తారీఖులు

ఉదయం 11-30 గం

అన్నపూర్ణ వారి

మాంగల్యబలం

(కళాత్మక చిత్రం)

ఎ. నాగేశ్వరరావు సావిత్రి రాజనుబోధన ఎస్ వి రంగారావు రేలంగి సూర్యకాంతం

జీవితపరమార్థక తరగతి 6 పై

నేడే చూడండి

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు అంజలి

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

బ్రహ్మచారి

నిర్మాత ఎం.ఎస్.సుబ్బారావు తాతినేని రామారావు

నిర్మాత దర్శకత్వం

ఏ.వి. సుబ్బారావు టి రామారావు

ఏ నాగేశ్వరరావు అంజలి దేవి రమాప్రభ నూర్జహాన్ తదితరులు

అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6.00 9-30

నవయుగ రిలీజ్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-3

10వ సంయుక్త వారం

అమృతా పిక్చర్స్ వారి

చెల్లెలి కాపురం

ప్రభాత్-హైదరాబాద్

లక్ష్మి సుందర్ అశోక్

వరంగల్ అమ్మవారి విజయదశమి

—శ్రీ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి

అంజలీదేవి

ఆదిపరాశక్తి

ఏ.వి. రంగారావు అంజలి

పద్మశ్రీ పరమేశ్వరి రాజశ్రీ శాంతి పద్మిని

అమిత గజకేసరి

బాలాజీచిత్రమందిర్

ముషీరాబాద్

రోజూ 2-45 6-15 9-30

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of The Deccan Chronicle Press 46, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher K. R. Nand Special L.M.E.E. Editor: Gora Sastri

నేడే చూడండి

విజయవారి

మహా యూబిజార్

(కళాత్మక చిత్రం)

ఎ. నాగేశ్వరరావు ఎస్ వరలక్ష్మి ఎస్ వి రంగారావు రేలంగి

సాగర్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-15 6-00 9-30 గం

భరణీ వారి

చండీరాణి

తా: ఎన్ టి రామారావు భానుమతి

లత (ఎయిర్ కూలర్)

(వాడపల్లి)

27 28 29 30 తారీఖులు

ఉదయం 11-00 గం

విజయవారి

అప్పుచేసి పప్పుకూడు

(కళాత్మక చిత్రం)

ఎన్ టి రామారావు సావిత్రి జగ్గయ్య గుమ్మడి రేలంగి గిరిజ సి.వి.రంగారావు ఎస్ నాగేశ్వరరావు రమణారెడ్డి

రు, 1-30, 1-30 6-30, 9-30

కమల్-హైదరాబాద్

27 28, 29 30 తారీఖులు

ఉదయం 11-15 గంటలకు

దేశద్రోహులు

తా: ఎన్ టి రామారావు దేవిక కాంతారావు రాజనాల రేలంగి. గిరిజ

స్కైలైన్-బషీర్ బాగ్

27 28. 29 30 తారీఖులు

ఉదయం 11-00 గం

అసాధ్యుడు

తా: కృష్ణ కె ఆర్ విజయ వాణిశ్రీ

చలం: ముక్కామల

25వ సంయుక్త వారం

జయంత్-హైదరాబాద్

ఆటలు 2-30 6-00, 9-30

దుర్గా-వరంగల్

వేములవాడ దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎన్నిక వాయిదా

(మా విలేకరి)

వేములవాడ డిసెంబర్, 26

శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ ఎన్నిక సమావేశంలో రసాభాసగా మారడంతో ఎన్నిక వాయిదా పడింది.

ట్రస్టీబోర్డు సభ్యులు సమావేశం ప్రారంభం కాగానే ఇటీవల నియమించిన స్థానికులు చెప్పుకున్న ఒక వ్యక్తిని చైర్మన్ గా నియమిస్తూ హైకోర్టు నుండి ఆర్డర్ జారీచేసిన దృష్ట్యా గందరగోళం నెలకొంది. చైర్మన్ ఎన్నిక వాయిదా పడడానికి ఆర్డరే ఇటీవల రద్దు అయిన దృష్ట్యా డిసెంబర్ 24న చైర్మన్ ఎన్నిక జరగవలసింది.

స్థానికంగా దాదాపు పన్నెండు వేల జనాభా లెక్కన ఉన్న వేములవాడ నుండి కనీసం ఒక ప్రతినిధినైనా ట్రస్టీబోర్డు పాలకవర్గం కల్పించని పక్షంలో పట్టణ వాసులు సరిగా గ్రామ నాయకులు గ్రామపంచాయితీ సర్పంచ్ శ్రీ తల్లపల్లి రాజమోహన్ నాయక్ తదితరులు వెళ్లి సమావేశ స్థలంవద్ద ధర్నా చేయనున్నట్లు జరిపారు.

సమావేశానికి కోరం లేకుండా పోవడానికి ఇతర కారణాలతోపాటు చైర్మన్ ఎన్నికలో సభ్యులమధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం కూడా ఒక కారణమని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది

కడప సమీపంలో మూడు బస్సులు ఢీకొనగా 30 మందికి గాయాలు

కడప డిసెంబర్ 26 (పి టి ఐ)

కడపకు ఒకటిన్నర మైళ్ళ దూరంలో రోడ్డుపై ఒకదానికొకటి పోయే రెండు బస్సులు ఎదురుగా వస్తున్నాయి లోపలి బస్సు ప్రక్కనే ఉన్న కాలువలోకి దూసుకుపోయింది. 30 మంది బస్సు ప్రయాణీకులు గాయపడ్డారని తెలియవచ్చింది.

గాయపడ్డ వారిలో అరుగురిని కడప ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు వారిలో ఒకవ్యక్తి పరిస్థితి ప్రమాదాన్ని సూచిస్తున్నదని తెలుస్తున్నది

ఒకేదిక్కుగా ప్రయాణం చేస్తున్న బస్సులు రెండు ఒకదానికొకటి దాటి పోవాలని ప్రయత్నిస్తూ ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొనడంవల్ల ఈ ప్రమాదం ఏర్పడిందని

పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు సాగిస్తున్నారు



కాశీనాథంలో జరిగిన జీవనాథ అఖిలభారత స్త్రీల కబడ్డీ పోటీలలో రన్నర్స్‌గా వచ్చిన ప్రతిభావంతుల్ని హైస్కూల్ జట్టు మొదటివరుస (ఎడమనుండి కుడికి) విజయలక్ష్మి జయలక్ష్మి రెండవవరుస: (ఎడమనుండి కుడికి) భాగ్యవతి (ప్రిఫెక్ట్ ఇన్‌స్పెక్టరస్) యం ప్రమీల (కెప్టెన్) సావిత్రమ్మ (పదానోపాధ్యాయురాలు) కె. హరిదర్శన్ (గౌరవకార్యదర్శి.) మూడవవరుస (ఎడమనుండి కుడికి) కె ఎలపతి హెచ్ పతి నర్సుల ప్రభావతి దేవికుమారి టి చంద్రకళ

వివాహ వయస్సును పెంచడానికి బిల్లు

న్యూఢిల్లీ డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

వస్తుతః అనేక కుటుంబనియంత్రణ కార్యక్రమాలలోదాటు దేశంలో జననాలను తగ్గించడానికి వివాహ వయస్సును కూడా పెంచాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది

వస్తుతః అమలులోఉన్న శారదాచట్టం నిబంధనలను ఉల్లంఘనలున్నూ నవరించడానికి కేంద్రఆరోగ్య కుటుంబనియంత్రణ శాఖ ముసాయిదా బిల్లును రూపొందించినది

పురుషుల వివాహవయస్సును 18 నుండి 21 సంవత్సరాలకూ స్త్రీల వివాహ వయస్సును 15 నుండి 18 సంవత్సరాలవరకూ పెంచడంద్వారా దేశంలో జననాల రేటును వీలైతంత వరకు తగ్గించవచ్చనని ప్రభుత్వం ఆశిస్తున్నది

1929లో మొట్టమొదటి సారిగా చట్టంగా రూపొందిన 1449 1956 సంవత్సరాలలో సవరణలు అయిన శారదాచట్టం ప్రకారం పురుషులవివాహవయస్సు 18సంవత్సరాలు, స్త్రీల వివాహ వయస్సు 15 సంవత్సరాలు

అయితే వస్తుతః దేశంలో అమలులో ఉన్న హిందూ వివాహచట్టం, ముస్లింల పర్సనల్ చట్టాలు, ఇతర వివిధజాతులకు వర్తించే ఆయా పర్సనల్ చట్టాల కింద వివాహ వయస్సులు వివిధరకాలుగా ఉన్నాయి. పురుషుల వివయంలో 15నుండి 21 సంవత్సరాల వరకున్నూ స్త్రీల వివయంలో 12 లేదా 13 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వరకూ ఇవి ఉన్నాయి

కనీస వివాహ నిషేధ చట్టంకింద 15 సంవత్సరాల వయస్సులోపిల్లలకుకాని 18 సంవత్సరాలలోపిల్లలకుకాని పెళ్ళి జరిగినా చేసినా కొన్నిశిక్షలు ఏర్పాటు చేశారు అయితే పెళ్ళిరద్దుకాకుండా వివయంలో ఈ చట్టానికి ప్రమేయమేమీ లేదు

సాంఘిక విప్లవంలో శారదా చట్టం వితంతు పునర్వివాహం జరిగినప్పటికి అందులో లోపాలున్నాయని ప్రభుత్వం భావిస్తున్నది ఈ చట్టంకింద జరిగిన నేరాలు ఎవరైనా ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావలసి ఉంటుంది మన దేశంలో అధికారులకూ సాంప్రదాయాలకూ అన్న జరిగిన నేరాలను ప్రజల సహకారంవల్ల ఇలాంటి నేరాలను ప్రజలు సాధారణంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరారు ప్రజల సహకారంలో శారదా చట్టం నామమాత్రమై పోయినది అందువల్ల నేరాలను ప్రభుత్వానికి తెలియజేసి ఒక విభాగాన్ని పౌర విభాగాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది

ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా చట్టం కింద ఏర్పాటయ్యే విభాగం పౌర రెండు రకాలుగా ఉంటుంది. ఒక దశలో ఈ విభాగం పత్రాల ద్వారా సాంఘిక చైతన్యం కలుగజేయడంలో సహకరిస్తుంది ఈ పథకం కింద నియమితులయ్యే అధికారులు సామాన్య జనుల మధ్యలో వెళ్ళి వివాహ వయస్సును పెంచినందువల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తారు

ప్రతిపాదిత చట్టం కింద నేరాలు జరిగినప్పుడు ఈ విభాగం వారు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తారు ప్రభుత్వంవెంటనే చర్యలు తీసుకుంటుంది

ప్రస్తుతం శారదా చట్టం కింద విధించిన శిక్ష మూడు మాసాల కారాగార శిక్ష మాత్రమే శిక్షను పరిశీలన కఠినం చెయ్యాలని ప్రభుత్వ సంకల్పం

ముజీబ్‌ను భుట్టో విడుదల చేస్తారని జగజీవన్ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో విజ్ఞతతో వ్యవహరిస్తారని పరిస్థితుల నిజానిజాలు గమనించి అంతర్జాతీయ నాయకుడు ముజీబుర్ రహ్మాన్‌ను విడుదల చేస్తారని ఆశిస్తున్నానని రక్షణమంత్రి జగజీవన్‌రామ్ అన్నారు

సిల్చార్, బికనీర్ జైసల్మేర్ బార్మేర్ మండలాలలోని అగ్రశ్రేణి స్థావరాలలో సైనికుల సన్నద్ధతను పరిశీలించి వస్తున్నప్పుడు ఆయన ఈ అభిప్రాయం వ్యక్తంచేశారు

మన సైన్యంలోని పరాక్రమశీలత, నౌకాదళం వారు ఈ యుద్ధంలో చూపిన ధైర్య సాహసాలూ శౌర్యమూ అపూర్వమైనవనీ మానవజాతి చరిత్రలోనే కాదు మన పురాణాలలో సైతం సాటిలేనివనీ జగజీవన్‌రామ్ వర్ణించినారు

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బరఫ్‌తుల్లాఖాన్ ఈ పర్యటనలో శ్రీ జగజీవన్‌రామ్ వెంట ఉన్నారు

విజయపురిలో వసంతలక్ష్మి నృత్యప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

విజయపురి డిసెంబర్ 26

నాగార్జునసాగర్ కళ్ళ ఆధ్యర్యాన హిల్ కాలనీ "రంగనాథ రంగశాల"లో ఇటీవల పదానం "భరత విద్యాలయం" వ్యవస్థాపక కళాకారులు శ్రీమతి వసంతలక్ష్మి నృత్య ప్రదర్శన జరిగింది కూచిపూడి ఒరిజినల్ నాట్య శైలిలో జరిగిన ఈ ప్రదర్శన అత్యంత తన్మయస్థాయిలో ప్రేక్షకులను ఆనందపరచింది

శ్రీమతి వసంతలక్ష్మి తమ గురు "సంగీత కళాప్రవీణ" శ్రీ నరసింహారావు ఒక సంవత్సరం పాటుగా సింగపూరులో భరతనాట్యాధ్యాపకులుగా అక్కడివారి కోరికపై వారికి విద్యగరపి ఈమధ్యనే స్వదేశానికి విజయవంతంగా తిరిగి వచ్చారు శ్రీ నరసింహారావు ప్రస్తావన "కళా క్షేత్రం"లో నాట్యాధ్యయనం చేసి మద్రాసు యూనివర్సిటి వారి "సంగీత కళాప్రవీణ" పట్టం పొందిన విద్యావేత్తలు నాట్య ప్రదర్శన పొడుగునా వారు పాడిన గాత్రసంగీతం అత్యద్భుతంగా ఉన్నది

"జయమంగళి" స్వాగత నృత్యంతో ప్రదర్శన ప్రారంభమయింది కూచిపూడి శైలిలో "రాగ మాలిక" (అదితాళం)లో కూర్చబడిన సంగీతంతో చక్కగా ప్రదర్శించారు తరువాత వరుసగా జతిస్వరం కృష్ణశబ్దం, పదం (నటనకూడివారి) జయదేవ అష్టపది, కూచిపూడి భరతనాట్య సాంప్రదాయ పద్ధతులో ప్రదర్శించారు కాదిసేవు విరామం తరువాత వరుసగా దశావతారాలు, జావళి పదం, శ్లోకం, తిల్లానా ప్రదర్శించారు

కిమాస్ రాగం ఆదితాళంలో అలరించిన "నరసుడ దరిజేరరా" అన్న జావళి అనుగుణ్యంగా నృత్య సంగీతాలు పూర్తి మంగా ఉన్నాయి

హిందోళరాగం ఆదితాళంలో కూర్చిన తిల్లానా ప్రదర్శన ఉత్తమ స్థాయిలో ఉన్నది.

నృత్యంలో నరికీ మానిన సుందర లలిత అంగవిన్యాసాలు, నేత్ర భ్రుకుటి లలాటాభినయాలు రంగస్థలం మీది శిల్ప వైచిత్రి శోభను పరచివి ప్రేక్షకులను పంత్రముగ్ధులను చేసాయి

శ్రీమతి వసంతలక్ష్మి నృత్యాలను అతి జాగరూకతతో నిర్వహించి సాంకేతికంగా అన్నిటిలో సమానమైన ఉన్నతస్థాయిని ప్రదర్శించారు

ప్రదర్శనకు ముందు శ్రీనరసింహారావు నాట్యరీతుల్ని గూర్చి సోదాహరణపూర్వకంగా ఉపన్యసించి ప్రేక్షకులకు బోధపరచారు

ప్రదర్శనానంతరం నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ టి సి కృష్ణారావు సతీమణి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ కళాకారులను అభినందించి పూర్వకంగా సన్మానించారు.

రెండు రూపాయల దొంగనోట్లుముద్రిస్తున్న ముఠా అరెస్టు

కొల్లం, డిసెంబర్ 26 (పి టి ఐ)

ఇక్కడికి పదిమైళ్ళ దూరంలోని చవర అనే పోట రెండు రూపాయల దొంగనోట్ల కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

ముద్రణ యంత్రాలన్నీ నాలుగు బ్లాకులను, ముద్రణలో ఉపయోగించే సిరాను, ఒకవైపు మట్టుకే అచ్చువేసిన 11 నోట్లు పోలీసుల స్వాధీనమైనవి

చిదంబరం (తమిళనాడు)లోని పోలీసులు అందజేసిన సమాచారాన్ని పరస్కరించుకుని ఈ అరెస్టులు జరిగాయి

ఫాట్మండులోని పాక్ కార్యాలయంలో మరో అధికారి తెగతెంపులు

కాట్మండు డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

ఇక్కడ పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ప్రథమ కార్యదర్శిగా పని చేస్తున్న ఎ కె ఎమ్ మసిహుద్దీన్ బంగ్లాదేశ్‌కు విధేయత ప్రకటించినట్టు అధికారి వర్గాలు తెలిపారు ఆర్ ఎన్ ఎస్ ప్రకటించింది

ఇప్పటికి ఇక్కడ పాక్ రాయబార కార్యాలయం నుండి ఎనిమిది మంది సిబ్బంది ఎన్ ఎస్. బంగ్లాదేశ్‌కు విధేయత ప్రకటించారు

క్రీడా భూమి

కూచ్‌బిహార్ ట్రాఫీ క్రికెట్ రెండవ ఇన్నింగ్స్‌లో బెంగాల్ 162పరుగులు

కటక్ డిసెంబర్ 24 (యు ఎన్ ఐ)

అంతర్ రాష్ట్ర స్కూల్ కూచ్ బిహార్ ట్రాఫీ క్రికెట్ పోటీలలో బెంగాల్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 162 పరుగుల సాధించారు బెంగాల్ మొదటిఇన్నింగ్స్‌లో 134 పరుగులు చేసింది ప్రత్యర్థులు ఒరిస్సాజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 66 పరుగులు మాత్రమే చేసారు

* * *

దక్షిణమండలం ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలో ఒరిస్సాపై మద్రాస్ ఆధిక్యత

మదాస్, డిసెంబర్ 26 (యుఎన్ఐ)

దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీ క్వార్టర్ ఫైనల్స్ మొదటిరోజు ఆటలో పదుర్లు జట్టు 117 పరుగులు చేసి అంతా అవుటయ్యారు

మదాస్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించి ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసారు

పరోక్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో కర్ణాటక జట్టు 42 పరుగులు చేయగా ప్రత్యర్థులు నాగపూర్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసారు.

* * *

శ్రీకృష్ణ గోల్డ్‌కప్ బరంపూర్ యునైటెడ్ క్లబ్ జట్టు విజేత

పాట్నా డిసెంబర్ 26 (పి టి ఐ)

శ్రీకృష్ణ గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలలో బరంపూర్ యునైటెడ్ క్లబ్ జట్టు కలకత్తా రైల్వే జట్టును ఓడించి గోల్డ్‌కప్‌ను సంపాదించింది.

నేడే చూడండి

ప్రేక్షకులు ప్రముఖంగా పొగడుచున్న అత్యుత్తమ చిత్రం

సంగీత; వినోద ప్రణయ సన్నివేశాలు మానులకు సంవత్సరం ప్రతిపాట హిట్

సులోచనా ముఖర్జీ పొదకన్న

"షర్మిలీ"

(కలర్ మన్ కలర్)

దర్శకత్వం: సమీర్ గంగూలీ

సంగీతం: ఎస్. డి బర్మన్

కపూర్, రాజేష్ ఖన్నా, నవీన్ నిశ్చల్, జయశ్రీ, నరేంద్రనాథ్ అనితదత్

జమరుద్ హైదరాబాద్ — స్కైలైన్ బషీర్‌బాగ్

ఆషా కాచిగూడ — సంగీత్ సికింద్రాబాద్

సంగీత్ సినిమాలో మాత్రమే

ఇండో-పాక్ యుద్ధం ప్రత్యేక న్యూస్‌రీల్ చూపించబడుచున్నది

రోజూ 3 ఆటలు; 3.00, 6-15, 9-30

ముందుగా మీ సీట్లు రిజర్వుచేసుకోండి

ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

8వ సంయుక్త వారం

విజయ వారి సమర్పణ

టైగర్ వాలా

దర్శకత్వం సంగీతం

ఎ సుబ్బారావు కళ్యాణ్ జీ ఆనంద్ జీ

రచయిత ఛాయాగ్రాహకుడు

వినోదిత్వా

రామకృష్ణ

86 ఎమ్ ఎమ్ హైదరాబాద్

మినర్వా-సికింద్రాబాద్

రోజూ 3-00 6-15 9-30

నేడే చూడండి

మట్టిలో మాణిక్యం

రీగల్-బైరతాబాద్

రోజూ: 2-30, 6-00 9-30

—శ్రీ పిక్చర్స్

అపూర-లాలాగూడ

27 28, 29, 30 తారీఖులు

ఉదయం 11-00 గంటలకు

"ఆరాధన"

తా: ఎ నాగేశ్వరరావు సావిత్రి గిరిజ జగ్గయ్య, గుమ్మడి రేలంగి, రమణారెడ్డి

నేడే చూడండి — నేడే చూడండి

రోజు 3 ఆటలు: 3.00 6.30 9-30

వెంకటేశ్-హైదరాబాద్ — అలంకార్-సికింద్రాబాద్

—శ్రీ తూంబిరామ పిక్చర్స్ రిలీజ్

ఆకాశవాణి

మంగళవారం 28-12-1971

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

(ప్రసారము 1)

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తి మకరందం 6-45 లాలిపాట జనమిరామన్, వయొలిన్ 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 ఏమృతాశని 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 రాజా అన్నాధీ ఉయ్ ప్రధ్వనియొలిన్ 9-00 బాలానందం సూచన ప్రసార సమాప్తి

(ప్రసారము 2)

12-05 చిత్రసీమ 12-20 హిందీపాటలు 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 వాద్యగోష్ఠి 1-30 వనితావాణి 1-50 బాలానందం సూచన 2-00 ఆంగములో వార్తలు 2-10 ప్రసారసమాప్తి

(ప్రసారము 3)

సా॥ 5-30 ఎమృతాశని 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగములో వార్తలు 6-05 పాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామసీమలు 7.00 అనగా అనగా కథానిక (పిల్లలకు) 7-05 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 లలిత సంగీతం 8-00 చిత్రగీతావళిని 8-15 చిత్రసీమ 8-30 జయవిన్యాసం 8-45 ఓయ్యా-బాలయ్య నాటిక 8-45 హిందీలో వార్తలు (కడపలమాత్రమే) 9-00 ఆంగములో వార్తలు 9-15 చిత్రసీమ 9-30 సంగీతోత్సవం (పదార్థాను సుందరిలో) 11-00 బాలానందం సూచన జనగణమన: ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

(ప్రసారము 1)

ఉ॥ 6.30 వందేమాతరం 6.40 ఈశ్వరాలాప తరంగం 7-00 హిందీలో వార్తలు 7-02 విశ్వజనసంగీతం 7-30 నేటి కార్యక్రమాలు 7-35 లలితసంగీతం 8.0 హిందుస్థానీసంగీతం 8-15 విరాసన సంగీతం 8-2 చిత్రగానాలు 8-40 ఉర్దూలో వార్తలు 9.00 ప్రభాతకాలి 9-30 ప్రసారసమాప్తి

(ప్రసారము 2)

మ॥ 2-00 లలితగీతాలు 2-1 హిందీలో వార్తలు 2-20 చిత్రగానాలు 2-30 శ్రీలకు (హిందీ) 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

(ప్రసారము 3)

సా॥ 6.30 యువవాణి హిందూస్థానీ సంగీతం 6-45 చిత్రసీమ 6-05 హిందీలో వార్తలు 6-10 రంగులతెర తెలుగులో కథదంబ కార్యక్రమము 6-40 చిత్రగానాలు 7-00 హిందీలో వార్తలు 7-02 నేటి కార్యక్రమము 7-05 కర్ణాటక సంగీతం 7-05 క్రీడారంగ సమీక్ష 8-00 హిందీలో వార్తలు 8-02 విశాల సంగీతం 8-05 భారతమేధావిజ్ఞానశాస్త్ర 8-25 హిందుస్థానీ సంగీతం 8-45 హిందీలో వార్తలు 9-00 చిత్రగానాలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 నైరంగి (ఉర్దూలో కార్యక్రమం) 10-30 జనగణమన ప్రసార సమాప్తి

పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ జాతీయుల భద్రతపట్ల ఆందోళన

ఢాకా డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ జాతీయుల భద్రత గురించి తన ఆందోళనను బంగ్లాదేశ్ ప్రతినిధుల్వం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు తెలియజేసింది

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు చెందిన అలీ రేమండీకు బంగ్లాదేశ్ ప్రభుత్వ రాజకీయ సలహాదారు అబ్దుస్ సమద్ పై విషయంలో తమ ఆందోళనను తెలిపారు

ముజీబ్‌ను పాకిస్తాన్ ఇంకా నిర్బంధంలోనే ఉంచడం బంగ్లాదేశ్ ప్రజలకు ప్రభుత్వానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అయన చెప్పారు

మస్సోలినీ సమాధిపై బాంబు ప్రేలుడు

రోమ్ (ఎటలీ) డిసెంబర్ 26 (ఎ పి)

ఇటలీదేశపు మాజీ నియంత బెనిటో మస్సోలినీ సమాధివద్ద నిన్న క్రిస్మస్ రోజున బాంబు ప్రేలినట్లు పోలీసులు తెలియజేశారు నష్టం వాటిల్లలేదు

"ఇదొక విచిత్రమైన పాశవిక చర్య" అని మస్సోలినీ భార్య పత్రికల వారితో అన్నారు అంతకుముందు ఆమె కుటుంబ సమాధులను సందర్శించి వచ్చారు

1922నుండి 1943 వరకు ఇటలీని పరిపాలించిన నియంత బెనిటో మస్సోలినీ స్విట్జర్లాండుకు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా ఇతరవిలాసీలని పార్టిజాన్లు హత్యచేశారు ఆతర్వాత మిలాన్ అడ్డుగులోయ గోతిలో ఆయన శవాన్ని వేలాడదీశారు మస్సోలినిసరసంచినతర్వాతవన్నా దేశీయులకు ప్రభుత్వం శవాన్ని అయని బార్యకు అప్పగించారు అనేక అడ్డంకులతో తోసిరాజని చివరికి కటుంబ సమాధులతోపాటు ఆయన శవానికి సమాధి చేశారు.

పాకిస్తాన్ బంగ్లాదేశ్ జాతీయుల భద్రతపట్ల ఆందోళన

ఢాకా డిసెంబర్ 26 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ జాతీయుల భద్రత గురించి తన ఆందోళనను బంగ్లాదేశ్ ప్రతినిధుల్వం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు తెలియజేసింది

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు చెందిన అలీ రేమండీకు బంగ్లాదేశ్ ప్రభుత్వ రాజకీయ సలహాదారు అబ్దుస్ సమద్ పై విషయంలో తమ ఆందోళనను తెలిపారు

ముజీబ్‌ను పాకిస్తాన్ ఇంకా నిర్బంధంలోనే ఉంచడం బంగ్లాదేశ్ ప్రజలకు ప్రభుత్వానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అయన చెప్పారు